కర్నూలు | నంద్యాల వార్త

1 జూలై 2025 మంగళవారం పేజీలు 4

సమస్యలను స్పష్టంగా పరిష్కరించాలి లాగిన్ లో అర్జీలు పెండింగ్ లేకుండా చూడాలి

: జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

కర్నూలు, జూన్ 30, ప్రభాతవార్త :

అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు...

అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు... పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు చూడాలన్నారు... సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 8, కర్నూలు ఆర్డీఓ వద్ద 3, పత్తికొండ ఆర్డీఓ వద్ద 3, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, కార్మిక శాఖ, ఐసిడిఎస్ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో అన్ని సమస్యలు వెంటనే పరిష్కరించాలి

– మంత్రి టి.జి.భరత్ ఆదేశాలు

కర్నూల్ హాస్పిటల్ జూన్ 30 ప్రభాతవార్త :

ఈరోజు కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సూపరింటెండెంట్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, గత సమావేశంలో చెప్పిన అంశాలపై ఏం జరిగింది అనేది అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సమస్యలు ఉండకూడదని స్పష్టం చేసిన మంత్రి, సూపర్ స్పెషాలిటీ, ఏఎంసీ, గైనిక్ ఓటీలకు యుపిఎస్ లు కల్పించాలని సూచించారు. సీసీ కెమెరాలు, స్ట్రీట్ లైటింగ్, పార్కింగ్ స్థలాల ఏర్పాటుపై ఆదేశాలు జారీచేశారు. హాస్టళ్లలో భద్రతపై రాజీ పడకూడదని తెలిపారు. ఐ హాస్పిటల్‌కు పరికరాల కొనుగోలుకు అనుమతులు ఇప్పించేందుకు జిల్లా కలెక్టర్‌ను మాట్లాడతానని చెప్పారు. గడియారం ఆసుపత్రిలో చిన్నపిల్లల వైద్యుడితో పాటు గైనకాలజిస్ట్‌ను డిప్యూటేషన్‌పై పంపాలన్నారు. మందులు బయట కొనాలని రోగులకు చెప్పే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లీకేజీలు ఉన్న భవనాలను గుర్తించి తక్షణం మరమ్మతులు చేయాలని, ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. సిబ్బంది నియామకానికి ప్రక్రియ మొదలుపెట్టాలని, గ్రీనరీ పెంచే దిశగా హార్టికల్చర్ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టినరసమ్మ, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

కోట్లల్లో సైబర్ నేరగాళ్ళ.. మోసం..!

నాగలాపురం సుంకులమ్మ సొమ్ముని వదలని సైబర్ నేరగాళ్లు

గత పది సంవత్సరాల క్రితం.. సైబర్ నేరాలు ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ కి సంబంధించిన సైబర్ నేరగాల్లు మోసాలకు పాల్పడి ప్రజల అకౌంట్లలో ఉన్న మొత్తాలను కాజేసేవారు . అయితే ఇటీవల కాలంలో సైబర్ నేరగాల్ల మోసం, అంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు విస్తరించింది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం సైబర్ నేరగాల్లు ఏజెంట్లను నియమించుకుని సైబర్ నేరాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు. కరోనా సమయంలో కరోనా వ్యాక్షిన్ వేయించుకున్నారా అంటూ అమాయక ప్రజలకు ఫోన్ చేసి ఓటీపీ నెంబరు తెలుసుకుని అమాయక ప్రజల అకౌంట్ల నుండి డబ్బులు కాజేసిన సైబర్ కేసులు కోకొల్లలు . ఇటీవల కాలంలో హైదరాబాద్ కేంద్రంగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోయి అమాయకుల ఖాతాల నుండి సొమ్మును ఎగరేసుకుపోతున్నారు

కర్నూలు ప్రభాతవార్త
జూన్, 30 ప్రతినిధి :

. గత మూడు నెలల క్రితం కర్నూల్ జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న నాగాలాపురం సుంకులమ్మ అలయ కమిటి ఆకౌంట్ల నుండి రూ . 10,95,000 కాజేసిన వైనం వెలుగుచూసింది. దీన్ని కొంత మంది వ్యక్తులు గోప్యంగా వుంచినప్పటికీ విషయం బయటికి రావడంతో జిల్లా పోలీస్ యంత్రాంగం సైబర్ నేరగాల్లపై దృష్టిసా రిచింది . ఈ నేపద్యంలో ఆలయ కమిటి నిర్వాహకులైన గోపాల్ రెడ్డి మరియు గొర్రెల పెంపక దారుల సంఘం మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు పేర్ల పైన స్థానిక బ్యాంకులో ఖాతా తెరిచారు. నాగాలాపురం సుంకులమ్మ దేవతకు వచ్చే ఆదాయం మొత్తాన్ని వీరి ఖాతాల్లోనే జమ చేసేవారు. శ్రీనివాసులు, సైబర్ నేరగాళ్లతో కుమ్మకై సైబర్ నేరగాళ్ళైనా హైదరాబాదుకు చెందిన సురేంద్ర అనే మూఠాతో సైబర్ మోసాలకు పాల్పడుతు న్నాడు. బ్యాంకు ఖాతాలో వున్న మొత్తంలో రూ. 10,95000 మాయం కావడం పై బ్యాంకు అకౌంట్ హోల్డర్ గోపాల్ రెడ్డికి అనుమానం వచ్చింది. దీనిపై స్థానిక నాగాలాపురం పోలీస్ స్టేషన్ లో 3 నెలల కిందట డబ్బులు మాయమైనట్లు శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి లు ఫిర్యాదు చేశారు. దీనిపై కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు దర్యా ప్తును వేగవంతం చేశారు. ఇందులో పలు ఆసక్తి కర విషయాలు వెలుగు చూసినట్లు పోలీస్ వర్గాలు గుర్తించాయి. సైబర్ నేరగాడైన సురేంద్ర ద్వారా గొర్రెల శ్రీనివాసు లు ఆకౌంటుకు 45000 జమ అయిన విషయం పోలీసుల దర్యాప్తులో వెలుగు చూసింది. తీగ లాగితే డొంక కదిలినట్లు గొర్రెల శ్రీనివాసులు సు పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా సైబర్ నేరగాళ్ళ ముఠా యొక్క వివరాలు వెల్లడయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా అమాయకుల ఖాతాల నుండి హైదరాబాదు కేంద్రంగా చేసుకుని సురేంద్ర, గొర్రెల శ్రీనివాసులు ముఠాగా ఏర్పడి దాదాపు 29 ఖాతాల నుండి కోట్ల రూపాయలు కాజేసి నట్లు తెలిసింది. వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 29 కేసులు నమోదైనట్లు సమా చారం. ఈ ముఠాతో ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయి అనే విషయంపై తాలూకా సీ.ఐ. చంద్రబాబు ఆధ్వర్యంలో పోలీసు బృందం దర్యాప్తు కొనసాగుతుంది. అయితే ఇధీలావుండగా నాగాలాపురం గ్రామ పెద్దలు ఆలయ నిర్వాహకులు కలిసి గొర్రెల శ్రీనివాసుతో 10, 95000 రూ రికవరీ చేయించే ప్రయత్నంలో వున్నట్లు తెలిసింది. ఒకప్పుడు సైబర్ నేరగాళ్లు మహానగరాలకు పరిమితమై నేరాలకు పాల్పడేవారు . ఇటీవల కాలంలో వారి మోసాలు గ్రామీణ ప్రాంతాలకు సైతం చేరుకున్నాయి, పోలీసులు ఎన్నోసార్లు సైబర్ నేరగాళ్ల పట్ల పత్రికా మాధ్యమాలలో ప్రకటనలు ఇస్తున్నా సైబర్ నేరగాళ్ల మోసాలు కొనసాగుతూనే ఉన్నాయి. బ్యాంకు అధికారులమని సైబర్ నేరగాళ్లు అమాయకులకు ఫోన్ చేసి ఓటీపీ నెంబరు తెలుసుకుని ప్రజల ఖాతాల్లోని నగదు కాజేస్తున్న కేసులు కోకొల్లలు సైబర్ నేరాలపై అవగాహన ఉన్నప్పుడే సైబర్ మోసాలపై అడ్డు కట్ట వేయవచ్చని పోలీసులు అంటున్నారు.

చట్టపరంగా న్యాయం..

: పిజిఆర్ఎస్‌లో ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, జూన్ 30, ప్రభాతవార్త :

బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో విచారించి తగిన న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 135 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మహిళా పిఎస్ డిఎస్పి శ్రీనివాసాచారి, సీఐ లు పాల్గొన్నారు

శ్రీశైలంలో పదవి విరమణ పొందినా..

విరమణ లేని ఆదికారి...!

: ఆవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా ఏండ్ల తరబడి చలమణి

: కూటమి ప్రభుత్వ ఉత్తర్వులైన వర్తిస్తాయా...? లేవా...?

శ్రీశైల మల్లన్న ఇది ఏమి తీరన్న.పదవి విరమణ పొందినా... విరమణ లేని అదికారిగా కొనసాగింపు ఏమిటి స్వామి...?నీ చెంత సేవచేయాలనే భావం ఉంటే ఉచిత సేవైన ఎంచుకోవచ్చు కదా స్వామి...?ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా మరల అనుమతులు తెచ్చుకోని ఏటికి ఏండ్ల తరబడి అప్పనంగా నీచెంత జీతభత్యలు పొందడం ఏమిస్వామి...?ఈ చెల్లింపులు ఎజేన్సిల ద్వారా పొందడం నీకు బారమే కదా స్వామి...?ఈ అధికారి కొనసాగింపులో తెర వేనుక సూత్రదారులేవరు స్వామి...?పదవి విరమణ పొందిన ఉధ్యోగి శేష జీవితం గడుపుతారేమో కదా స్వామి...?

శ్రీశైలంప్రాజెక్టు, జూన్30,ప్రభాతవార్త

ఈ ఆవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి గత ప్రభుత్వ హయంలో దేవదాయశాఖ అధికారి ఒక ఏడాదిపాటు మాత్రం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు వాటినే భూచిగా చూపిస్తూ గుట్టుచప్పుడు కాకుండా రెన్యూవల్ పేరుతో ఉద్యోగి కొనసాగింపు సరియైనదేనా స్వామి...?ఈ అధికారి కొనసాగింపు లకు అడ్డంకిలు లేకుండా ప్రోత్స హించడంలో క్షేత్రపాలనాధికారుల అంతర్యం ఏమైన దాగి ఉందా స్వామి...? వయస్సు తడబడే స్థితిలో ఈ కొనసాగింపు ఈ అధికారికి అవసరమా స్వామి...? ఈ ప్రశ్నలన్నింటికి ఇక మీరే జవాబు ఇవ్వ స్వామి. శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఓ దివ్య మహాపుణ్య క్షేత్రం. అష్టదశ శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లింగం కలగలసిన పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రంలోనే గతంలో ఏండ్ల తరబడి ఉధ్యోగం చేసి 2015 వ సంవత్సరంలో పదవి విరమణ పొందిన ఓ ఉద్యోగి, ఈ దేవస్థానం నుండి పెన్స్‌న్ పొందుతూ ఉండడం స్థానిక దేవస్థానం ఉధ్యోగులకు తెలిసిన సంగతే. ఓ ప్రక్క పదవి విరమణ అయిన పేన్స్‌న్ పొందుతూనే మరోమారు 2022వ సంవత్సరంలో శ్రీశైలంలో గల ఉధ్యనవనాల అసిస్టేంట్ డైరక్టర్ టెక్నికల్ అని ఆవుట్‌సోర్సింగ్ ఉధ్యోగంను సాదించడంలో సక్స్‌స్ అయ్యాడు అ ఉద్యోగి. అంటే ఆ ఉధ్యోగి పలుకుబడి అనుకోవాలా.? ధన బలం అనుకోవాలా..?ఏమి అనుకొవాలో కాని స్వామి ఈ అదికారి కొనసాగింపుపై క్షేత్ర ఉధ్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది. అయితే ఈ నెల జూన్ మాసం ఇరవై ఏడవ తేదినాటికి రెన్యూవల్ గడువు కూడా ముగిసింది. ఈ విషయం చరవాణి వాట్స్‌ప్ గ్రూప్‌ల్లో చక్కర్లు కొడుతుంది. అయిన కాని అయన విధుల్లో యధావిధిగా కొనసాగడంపై సర్వత్ర స్థానిక ఉధ్యోగుల్లో విమర్శలు వినబడుచున్నాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా పదవి విరమణ పొందిన ఉద్యోగులను కొనసాగింపు నిలిపివేయాలని ఉత్తర్వులను వెలువరించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ఉత్తర్వులు అ అధికారికి వర్తిస్తాయా...?లేవా...? అన్న విషయం ఉధ్యోగుల్లో తర్జనభర్జనలు మొదలైయ్యాయి. ఆవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా తమ రెన్యూవుల్ గడువు కూడా ముగిసింది అన్న విషయం మరిచాడా...? ఏమో కాని తాను మాత్రం విధుల్లోనే కొనసాగుతానులే అనుకోనే ఏమో యధా విధిగా విధులకు హాజరుకావడం పలువురి ఉధ్యోగులను అశ్చర్యంకు గురిచేస్తుంది. పదవి విరమణ పొంది, పెన్స్‌న్ పొందుతూ,

• వివరాలు 2లో

ప్రజా సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి

: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, జూన్, 30 ప్రభాతవార్త ప్రతినిధి :

ప్రజా సమస్యలను నాణ్యతతో మెరుగైన రీతిలో పరిష్కరించేలా బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పి జి ఆర్ ఎస్ దరఖాస్తులను ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా నిర్ణీత కాల పరిమితి లోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్ ను కూడా వారికి అర్థమయ్యే రీతిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా అర్జీలను పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక వచ్చే దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్ చైర్, ర్యాంపు ఏర్పాటు చేయాలని డిఆర్ఓ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్

ఆదేశించారు. జిల్లా అధికారులు జరిపే ఉత్తర, ప్రత్యుత్తరాలు కేవలం ఈ ఆఫీస్ ద్వారానే పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. పి4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్) సర్వేలో భాగంగా జిల్లాలో బంగారు కుటుంబాలకు చేయూతను ఇచ్చేందుకు మార్గదర్శులుగా నమోదయ్యే వారికి పూర్తి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గుర్తించిన 42వేల మంది బంగారు కుటుంబాలు, 2800 చెంచు కుటుంబాలు ఉన్నాయని వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు కూడా స్వచ్ఛందంగా మార్గదర్శకులుగా నమోదై బంగారు కుటుంబాలకు చేయూతను అందజేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో అన్ని పాఠశాలలు, కళాశాలలో పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని గిరిజన, బిసి, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా బీసీ సంక్షేమ వసతి గృహాల్లో బాత్రూమ్స్, మరుగుదొడ్లు నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా స్పెషల్ ఆఫీసర్లు నిత్యం వసతి గృహాలను తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. జూలై 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ సందర్భంగా అందుకు తగిన మొత్తాన్ని బ్యాంకుల నుండి ఉపసంహరణ చేసుకొని పెన్షన్ పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు.

డి ఎల్ పి ఓ గా తిమ్మక్క

ఆదోని జూన్ 30 ప్రభాతవార్త :

ఆదోనిపి ఎల్ పి ఓ గా తిమ్మక్క బాధితులు చేపట్టారు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వారి ఛాంబర్ నందు ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కి పుష్ప గుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది

నల్లమలలో విద్యకు దూరమవుతున్న.. గిరిపుత్రులు..!

: ఆత్మకూరు పట్టణంలోని జగద్గురుమఠం ఎదురుగా రోడ్డుపై గిరిపుత్రులు

: కోట్లాది నిధులు కేటాయించిన గిరిజన అభివృద్ధి విఫలం

శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి

ఆత్మకూరు, జూన్30, ప్రభాతవార్త: అమ్మప్రేమను చాటుకోని పసిపిల్లలతో రోడ్డుపై బిక్షాటన చేస్తూ పిల్లల ఆకలికేకలు తీర్చేందుకు కన్నతల్లి తలిడిలిపోతున్న అమ్మప్రేమతో గుక్కెడు కూటి కోసం ఆకలి దప్పికలు తీర్చుకునేందుకు నల్లమలలో నివశించేకొందరు కొందరు గిరిపుత్రులు చిన్న వయస్సు నుంచి విద్యకు దూరమవుతూ తల్లిదండ్రులతో పాటు వివిద చెడు అలవాట్లకు బానిసత్వంగా మారుతున్నారు. సోమవారం నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో జగద్గురు మఠం ఎదురుగా ఒక చిన్న పసిపిల్ల ముగ్గురు పిల్లలతో ఓ కన్నతల్లి రోడ్డుపై బిక్షాటన చేస్తూ ప్రజలకు కనిపించింది. చిన్నపిల్లవాడికి వేషదారన కోసం ఒంటిపై సిల్వర్ పేయింట్ వేయించి రోడ్డుపై కూర్చోపెట్టారు. తనతో పాటు ఆడుకోవాల్సిన ఓ పిల్లవాడు పేయింట్‌తో నిండి ఉన్న విషయాని చూసిన మరో ఇద్దరు పిల్లలు అతనితో రోడ్డుపై ముచ్చటిస్తూ ముగ్గురు కూర్చుకున్నారు. పసిపాపను ఒడిలో పెట్టుకోని ఆ కన్నతల్లి అమ్మప్రేమను చాటుకునే విదంగా పిల్లలకు ఆకలి కేకలు తీర్చేందుకు బిక్షాటన చేస్తున్న సన్నివేశం ప్రభాతవార్తకు చిక్కింది. కోట్లాది రూపాయాలు గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం, విద్య కోసం ఖర్చు చేసేందుకు ఐటిడిఏ ప్రాజెక్టు కార్యాలయం ఏర్పాటు చేసింది.

అయితే గత వైసిపి ప్రభుత్వంలో చెంచు గిరిజనుల అభివృద్ధి కోసం ఈ శాఖ ఎన్నికోట్లు ఖర్చు చేసిందో ఏమో తెలియదు. గత టిడిపి ప్రభుత్వంలో నల్లమలలో నివశించే చెంచు గిరిజనులకు సబ్సీడి క్రింద మేకలు, గొర్రెలు, పశువులతో పాటు వివిధ రుణాలు అందించేందుకు కోట్లాదిరూపాయాలు అప్పటి టిడిపి ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మళ్లీ ఇప్పుడు తిరిగి ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు విద్య, వైద్యం, సంక్షేమం అమలు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన పథకం కార్యక్రమాలు ఎన్నో చేపట్టింది. ఆత్మకూరు మండల పరిదిలో నెలకొన్న కొన్ని చెంచు గిరిజన గూడెలలో విద్యను చదువుకోవాల్సిన చిన్న పిల్లలు ఇప్పటి నుంచే బిక్షాటనకు అలవాటు పడుతూ తమ భవిష్యత్‌ను నాశనం చేసుకునే విదంగా కొనసాగుతున్న నేపథ్యంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు కోట్లాది రూపాయాలు నిధులు కేటాయింపుతో గిరిజన అభివృద్ధి కోసం అధికార యంత్రాంగం చేపడుతుంది. ఈనేపథ్యంలో నల్లమల అటవీ ప్రాంతంలో నివశించే చెంచు గిరిజన గూడెలలో తల్లిదండ్రులతో పాటు పట్టణాలకు వచ్చి పసిపిల్లల నుంచి 5సంవత్సరాలోపు పిల్లల వరకు రోడ్డుపై భిక్షాటన చేస్తుంటే ప్రతి ఒక్కరి హృదయాలను ఈ సన్నివేశం కలిచివేసింది. మానవత్వం చాటుకోవాల్సిన మనుషుల మద్య ఆకలితో అలమటిస్తున్న ఆ చిన్నారులకు సిల్వర్ పేయింట్ వేషదారనతోనే వారి కుటుంబం జీవనం కొనసాగిస్తుందంటే పురటి పిల్లతో రోడ్డుపై ఉన్న ఆ కన్నతల్లి ఎంత ఆకలితో అలమటిస్తుందో అనే విషయం బాదకరం, ఏదిఏమైన్నప్పటికి చెంచు గిరిజన చిన్నారులకు అంగన్‌వాడి కేంద్రాలు, గిరిజన ఆశ్రమపాఠశాలలు, రేసిడెన్షిల్ స్కూలు ఏర్పాటు చేసిన్నప్పటికి క్రింది స్థాయి అధికారుల వైపల్యాలతో చెంచు గిరిజనులు తమ పిల్లల భవిష్యత్‌ను నాశనం చేసుకోవడం జరుగుతుంది. ఐటిడిఏ అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం స్పందించి పట్టణాలలో బిక్షాటన చేస్తూ విద్యకు దూరమవుతున్న వారిని గుర్తించి గిరిజనులకు అందించే విద్యను నల్లమలలో నివశించే గిరిపుత్రులకు అందించే విదంగా చొరవ తీసుకోవాలని పలు గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ విషయంపై నంద్యాల జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వెంకట శివప్రసాద్‌ను ప్రభాతవార్త సోమవారం చరవాణి ద్వారా ప్రత్యేకించి మాట్లాడగా చెంచు గిరిపుత్రులు తల్లిదండ్రులతో పాటు రోడ్లపై బిక్షాటన చేస్తూ కనిపిస్తే వెంటనే మాశాఖకు సమాచారం అందిస్తే వారికి అన్ని విదాలుగా మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని నంద్యాల జిల్లా ట్రైబల్ వెల్ఫేర్, శ్రీశైలం ఐటిడిఏ అధికారి వెంకట శివప్రసాద్ తెలియజేశారు. ఆత్మకూరు పట్టణంలోని జగద్గురు మఠం ముందర గిరిజన పిల్లలు విద్యకు దూరమయారు అనే విషయాని తమ దృష్టికి ప్రభాతవార్త తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఐటిడిఏ పిఓ అధికారి చెంచు గిరిజపనులకు ప్రత్యేక నిధులు కేటాయించి వారి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

విద్యార్థులకు అత్యున్నత చట్టాలపై అవగాహన

కర్నూలు విద్య, జూన్ 30, ప్రభాతవార్తః

విద్యార్థులకు చిన్నతనం నుండే పార్లమెంటు లాంటి అత్యున్నత చట్టసభలపై అవగాహన కల్పించడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన మాక్ పార్లమెంటు కార్యక్రమంలో టీజీ వెంకటేష్ స్పీకర్‌గా వ్యవహరించారు. దేశంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా బిజెపి మహిళా మోర్చ ఆధ్వర్యంలో నగర శివారులోని డాక్టర్ కెవి సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాలలో ఏర్పాటుచేసిన మాక్ పార్లమెంటు కార్య క్రమంలో టీజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని పార్లమెంటు నడుపుతుందని టీజీ వివరించారు. పార్లమెంటులో దేశానికి అవసరమైన కీలకమైన బిల్లులు ఆమోదించడంతో పాటు దేశ భవిష్యత్తును ఉద్దేశించి అంశాలను చర్చిస్తుందని ఎక్కడైనా పొరపాట్లు జరిగితే దానిని ఎదిరించేందుకు అవసరమయ్యే నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ఈవిషయాన్ని భావితరాల పౌరులు అయిన విద్యార్థులు చిన్నతనం నుంచే తెలుసుకోవాల్సి ఉంటుందని వివరించారు. పార్లమెంటులో అవేశంగా మాట్లాడితే వారికి సంబంధించిన కార్యకర్తలు అవేశానికి లోనౌతుంటారని అలాంటి అపోహాలకు గురికావద్దని తెలిపారు. మొక్కై వంగనిదే మానై వంగదు అనే సామెతను గుర్తుచేస్తు విద్యార్థి దశలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిఒక్కరు తమ జీవితంలో నిజమే మాట్లాడాలని, న్యాయంగా బతకాలని ఆయన సూచించారు. ఈసందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు చెప్పిన వారికి నగదు ప్రొత్సాహకాన్ని అందజేశారు.

దేవాలయ భూములను రక్షించండి..!

: హైకోర్టు డివిజన్ బెంజ్ తీర్పును అమలు చేయండి

: చిప్పగిరి తాసిల్దార్ ను కోరిన మాజీ ధర్మకర్తలు , ప్రజలు

చిప్పగిరి, జూన్, 30, ప్రభాతవార్త :

రాయల పరిపాలన నుండి ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ప్రసిద్ధిగాంచిన, చిప్పగిరి పుణ్యక్షేత్రానికి సంబంధించిన చెన్నకేశవ, భోగేశ్వర, దేవాలయాల భూములను, రక్షించండి అని ఆ దేవాలయాల మాజీ ధర్మకర్తలు చిప్పగిరి గ్రామ నివాసులు బంగారు తిమ్మప్ప, హనుమంతు, గ్రామస్తులు జనార్దన్ స్వామి, భోగి స్వామి, లోకనాథ్, ఓబులేసు, బర్మే డీజిల్ పెద్దన్న, తోపాటు తదితరులు సోమవారం చిప్పగిరి తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ను కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి వచ్చి, 1945 సంవత్సరము నుండి ఈ భూములు దేవాలయానికి సంబంధించి రికార్డులు ఉన్నవి చూపించారు. అనంతరం 2000 సంవత్సరంలో సర్వేనెంబర్ 95బి, 99ఏ లలో చిప్పగిరి గ్రామానికి చెందిన వన్నాల తిమ్మప్పకు పది ఎకరాలు, శివరాములకు 10. 42 సెంట్లు, ఆంజనేయులుకు, 10.25 సెంట్లు, భూమి తమ పేర్ల మీద చేసుకున్నారని వారు ఆరోపించారు. దీంతో వన్నాల ఆంజనేయులు కుటుంబ సభ్యులు దేవాలయానికి సేవలు చేయకుండా, వస్త్రాలు ఇవ్వకుండా రాజకీయ పలకబడితో, పట్టాలు మార్చుకొని పాస్ పుస్తకాలు చేయించుకున్నాడని అప్పటి ధర్మకర్తలు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో, తాసిల్దార్ ఆర్డీవోకు రిపోర్టు పంపగా, అప్పటి ఆర్డీవో జాయింట్ కలెక్టర్కు పంపినట్లు, జాయింట్ కలెక్టర్ విచారించి,వన్నాల కుటుంబ సభ్యులపై ఉన్న పాస్తు పుస్తకాలను రద్దు పరచారాన్ని తెలిపారు. దీంతో ఎండోమెంట్ భూములు తమవేనని, తమకే ఇవ్వాలని జాయింట్ కలెక్టర్, ఆర్డర్ ను

ఛాలెంజ్ చేస్తూ, 2014లో హైకోర్టులో వన్నాల ఆంజనేయులు అప్పీల్ చేసుకున్నాడని, దీంతో పది సంవత్సరాలు కోర్టులో స్టే కొనసాగిందని తెలిపారు. హైకోర్టు సింగిల్ బెంచ్, జెసి ఆర్డర్ ను రద్దు పరుస్తూ, వన్నాల ఆంజనేయులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. దీంతో 2023 లో హైకోర్టు డివిజన్ బెంచ్ కు దేవాలయాల తరఫున వెళ్లగా, ఆర్ సి నెంబర్ డబ్ల్యూ, 935 ఆఫ్ 2023 లో తీర్పు 23,02,2024 లో దేవాలయ భూములను పరిరక్షించి కాపాడాలని, అలాగే ఆ భూములకు సంబంధించి చాకిరి చేస్తున్నట్లయితే విచారించి అర్హత ఉంటే వారికి కేటాయించాలని, లేకపోతే దేవాలయాలకు చాకిరీ చేసేవాళ్లను ఏర్పాటు చేసుకోవాలని దేవాదాయ శాఖ ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ కు ఉత్తర్వులు జారీ చేస్తూ, జాయింట్ కలెక్టర్కు భూములను అన్యాక్రాంతం కాకుండా దేవాలయ భూములను రక్షించాలని, ఆర్డర్ అమలు చేయాలని, ఉత్తర్వులు జారీ చేసినట్లు తాసిల్దార్ కు వివరించారు. దీంతో తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ మాట్లాడుతూ, దేవాలయ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని,

కచ్చితంగా హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ ఆర్డర్ ను అమలు చేస్తామని తెలియజేశారు. జెసి ఆర్డర్ ను పాస్ చేసుకుని పొలంలోకి అన్యాయంగా ఎవరు వెళ్లకుండా ఆర్డర్ సిఫారసు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం దేవాలయ భూమి ఈ సర్వే నంబర్లకు సంబంధించి అవకతవకలు జరగకుండా జేసీ ఆర్డర్ ను అమలు చేయాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునితను, సీనియర్ అసిస్టెంట్, వీఆర్వోను తాసిల్దార్ ఆదేశించారు. దేవాలయ భూముల లోకి దౌర్జన్యంగా వెళుతున్న వారిపై చర్యలు తీసుకోవాలిచిప్పగిరి ఎస్సై ను కోరిన అఖిల పక్ష పార్టీల నాయకులు దాదాపు 15 సంవత్సరాలు నుండి దేవాలయ భూములు కోర్టులో స్టే నడుస్తుందని, అయితే హైకోర్టు డివిజన్ బెంజ్ తీర్పుకు వ్యతిరేకంగా గ్రామానికి చెందిన వన్నాల ఆంజనేయులు వెళ్లి దౌర్జన్యం చేస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని, దేవాలయ భూములను కాపాడాలని, దేవాలయాల మాజీ ధర్మకర్తలు బంగారు తిమ్మప్ప, హనుమంతు, తో పాటు టిడిపి నాయకులు జనార్దన్ స్వామి, భోగి స్వామి, బర్మే పెద్దయ్య, వైసిపి నాయకులు ఓబులేసు, లోకనాథ్, తో పాటు తదితరులు సోమవారం చిప్పగిరి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్సై ఏపీ శ్రీనివాసులను కోరారు. దీంతో స్పందించిన ఎస్ఐ, దేవాలయానికి సంబంధించిన రికార్డులను, హైకోర్టు ఏ ఏ సంవత్సరంలో ఎవరికి ఏ విధంగా ఆర్డర్ పాస్ చేసిందో వాటిని క్షుణ్ణంగా తెలుసుకున్నాడు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ రికార్డు పరంగా దేవాలయ భూములు ఎవరికి చెందుతాయో వారికి వచ్చే విధంగా తగు చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.

శక్తి టీం ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహ

ఎమ్మిగనూరు క్రైం, జూన్ 30 ప్రభాతవార్త :

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు సబ్ డివిజనల్ డిఎస్పీ ఉపేంద్ర బాబు, పట్టణ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి అధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలోని గుడ్ బేస్ ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు శక్తి టీం ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి టీం ప్రాధాన్యత, 1930 సైబర్ నేరాలపై అవగాహన, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. చైల్డ్ మ్యారేజెస్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థి, విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళా శక్తి టీం ను ఏర్పాటుచేసింది. మహిళలపై నేరాలను తగ్గించేందుకు ఈ ప్రత్యేక టీం ఉపయోగపడుతుంది. అన్నిప్రాంతాల్లో మహిళా శక్తి టీం మహిళలపై దాడులు జరిగితే ఎలా రక్షించుకోవాలి అనేదానిపై అవగాహన సదస్సు ఏర్పాటుచేసి మహిళల్లో చైతన్యం తెస్తున్నారు. సైబర్ క్రైంద్వారా కూడా జరుగుతున్న వేధింపులను తగ్గించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ వాసు బాబు, శక్తీ టీం సిబ్బంది ఏఎస్ఐ 2372 ఏ. నటరాజ్ , కానిస్టేబుల్ 1183, 2431, డబ్ల్యూపిసి 3103 పాల్గొన్నారు.

పారశుద్ధ్యం, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

– ఎంపీడిఓ

పాములపాడు రూరల్, జూన్ 30, ప్రభాతవార్తః

గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అప్రమత్తంగా ఉండాలని పంచాయితీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లకు ఎంపీడిఓ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ఎంపీడిఓ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పారిశుద్ధంపై సీజనల్ వ్యాధులపై సమావేశం నిర్వహించారు. ఎంపీడిఓ చంద్రశేఖర్, డిప్యూటి ఎంపీడిఓ సులోచన, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ సువర్చలలు పంచాయితీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా అలాగే మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. తాగునీటి ట్యాంకులను 15 రోజులకోక సారి శుభ్రం చేసి నీటిని క్లోరినైజేషన్ చేయాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు జవాబుదారితనంగా పనిచేయాలన్నారు.

చదువులో మంచి ప్రతిభ చూపినప్పుడే ఆ ఉపాధ్యాయునికి విలువ.

చిప్పగిరి, జూన్ ,30,ప్రభాతవార:

చదువులో విద్యార్థులందరూ కూడా ఉన్నత శిఖరాలకు చేరినప్పుడే ఆ చదువు నేర్పిన ఉపాధ్యాయులకు సమాజంలో మంచి విలువ, ప్రాధాన్యత పెరుగుతుందని పదవి విరమణ పొందుతున్న సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు హనుమేశ్వం రావు తెలిపారు. సోమవారం ఏరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులుగా పని చేస్తున్న హనుమేశ్వరరావు నుదంపతులను,ప్రధానోపాధ్యాయులు బి కృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, పదవి విరమణ పొందుతున్న హనుమేశ్వరరావు బంధువులు పూలమాల శాలబాలతో ఘనంగా సన్మానించారు. ఏరూరు గ్రామ పెద్దలు సాగునీటి సంఘం అధ్యక్షులు ధనుంజయ, రాజన్న, బాలకృష్ణ,హరి , వాల్మీకి నాయకుడు బసిరెడ్డి,ఉపాధ్యాయులు చిప్పగిరి దాసరినారాయణ, గోవర్ధన్ ,స్వామివెంకటేశ్వర్లు, రఫిక్, నరసింహులు, రాజగోపాల్ ,శ్రీనివాసులు, పద్మావతి పాల్గొన్నారు.

చెంచుగూడెంకు ఆర్టీసీ బస్సు

– హర్షం వ్యక్తం చేసిన గిరిజనులు

కొత్తపల్లె, జూన్ 30, ప్రభాతవార్తః

మండలంలోని పెద్దగుమ్మడాపురం, చెంచుగూడెంకు ఆర్టీసి బస్సు రావడంతో చెంచు గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు శివారెడ్డి గ్రామమాజీ సర్పంచ్ శంకరయ్య విటిడిఏ ప్రసిడెంట్ పులిచర్ల శంకరయ్య మాట్లాడుతూ ఆత్మకూరు ఆర్టీసి డిపో నుండి పెద్ద గుమ్మడాపురం గ్రామానికి ఆర్టీసి బస్సు నడిపేవారన్నారు. సమీపంలోనే ఉన్న చెంచుగూడెంకు బస్సులేని కారణంగా చెంచులు ఇబ్బందిపడేవారన్నారు. ఈవిషయాన్ని ఆత్మకూరు ఆర్టీసి డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన డిపో మేనేజర్ సోమవారం నుండి చెంచుగూడెంకు బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. దీంతో చెంచు గిరిజనులు ఎన్నో సంవత్సరాల నుండి బస్సు సౌకర్యం లేక గ్రామం వరకు కాలినడకన వచ్చేవారమని బస్సు సౌకర్యం ఉండడంతో చెంచు గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తెలుగు అంకన్న, చిన్న బయన్న, రాముడు, మూగెమ్మ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

కొత్తపల్లె, జూన్ 30, ప్రభాతవార్తః

రైతులకు ఎరువులు పురుగుల మందులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయశాఖ అధికారి అమీరున్నిసా బేగం దుకాణదారులకు హెచ్చరించారు. ఆమె సోమవారం మండల కేంద్రం కొత్తపల్లె ఉన్న పుష్కర, రాజేశ్వరీ, మన గ్రోమోర్ ఎరువుల, విత్తనాల దుకాణాలను అకస్మికంగా తనిఖీచేశారు. తనిఖీల్లో భాగంగా దుకాణా యజమానులు కొన్ని ఎరువులకు, విత్తనాలకు ఇన్వాస్ ఇవ్వాలని తెలిపారు. అనంతరం. కొనుగోలు చేసిన ప్రతిరైతుకు తప్ప కుండా బిల్లు ఇచ్చి సంతకం తీసుకోవాలన్నారు. స్టాక్ రిజిష్టర్లు, బిల్లు పుస్తకాలు తప్పకుండా అప్ డేట్ చేయాలన్నారు. అమ్మిన ఎరువులను ఈపాస్లో అప్డేట్ చేయాలన్నారు. రైతులకు ఎరువులను లింకు పెట్టరాదని అధిక ధరలకు అమ్మరాదన్నారు. అనాధికార కల్తీ ఎరువులు, విత్తనాలు రైతులకు అమ్మితే చర్యలు తప్పవన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి నాగశ్రీ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు టీడీపీ కార్యాలయంలో సమావేశం

ఆలూరు, జూన్30, ప్రభాతవార్త;

ఆలూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు మండల కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలకు, బూత్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులతో సమావేశం కానున్నట్లు ఆలూరు టీడీపీ ఇన్చార్జి వీరభద్రగౌడ్ సోమవారం తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ఈనెల 2వ తేదీన నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమంపై పార్టీ నాయకులకు అవగాహన కల్పించడం, ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్లడం తదితర విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. పార్టీ నాయకులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

ఉలిందకొండ హైవేలో రోడ్డు ప్రమాదం

– ఒకరు మృతి.. మరొకరికి గాయాలు.. – క్షతగాత్రులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

వెల్దుర్తి, జూన్30, ప్రభాతవార్త:

ఉలిందకొండ పోలీస్స్టేషన్ పరిధిలోని జాతీయరహదారిపై కొంగనపాడు బ్రిడ్జి వద్ద సోమవారం బైకును కారు ఢీ కొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరు గాయాల పాలయ్యారు. వివరాలలోకి వెళితే వెల్దుర్తి మండలం చెరుకులపాడు గ్రామానికి చెందిన రామక్రిష్ణ, మనోహార్లు కర్నూలులో రోజువారి కూలీపనుల నిమిత్తం మోటర్బైక్పై తమ గ్రామం నుంచి కర్నూలుకు బయలుదేరారు. అయితే కొంగనపాడు బ్రిడ్జి వద్ద వీరి బైక్ను కారు ఢీ కొట్టగా బోయ మనోహార్కు తీవ్ర రక్తగాయాలు, రామక్రిష్ణకు రక్తగాయాలు అయ్యాయి.వీరిని హైవే అంబులెన్స్లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి స్పందించి కర్నూలులోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు.కోలుకోలేక మృతిచెందిన బోయరామక్రిష్ణ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి తాను అండగా ఉంటానన్నారు.ఇక గాయాలపాలైన మనోహార్కు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను ఆమె కోరారు.

దేవనకొండలో బీసీ బాలుర వసతిగృహాన్ని పున: ప్రారంభించాలి

దేవనకొండ, జూన్30, ప్రభాతవార్త;

మండలకేంద్రమైన దేవనకొండలో బీసీ ప్రభుత్వ బాలుర వసతిగృహాన్ని పున: ప్రారంభించాలని, అలాగే బీసీ బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్లో తహసీల్దార్ రామాంజనేయులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవనకొండ మండలంలో కరువు కాటకాలతో తల్లిదండ్రులు వలసలు వెళ్తుంటారని, మండలకేంద్రాల్లో వసతిగృహాలు ఉంటే ఇక్కడ విద్యార్థులు చేరేందుకు అవకాశం ఉంటుందన్నారు. లేనిపక్షంలో విద్యార్థులు మధ్యలోనే చదువుకు స్వస్తి చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వసతిగృహాల ఏర్పాటుకు అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇజాజ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను భూమి లేని రైతులకు ఇవ్వాలి

– కర్నూలు జిల్లాకలక్టర్కు వినతిపత్రం ఇచ్చిన గుంటుపల్లి తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు..

వెల్దుర్తి, జూన్30, ప్రభాతవార్త:

వెల్దుర్తి మండలలోని సూదేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల గుంటుపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి 50 ఎకరాలు భూమిలేని చిన్న, సన్నకారు రైతులకు ఇవ్వాలని గుంటుపల్లి తెదేపా నాయకులు ఈదులవెంకటరాముడు అన్నారు. ఇందుకు సంబంధించి కర్నూలు జిల్లాకలెక్టర్ పేరుతో జిల్లా తెదేపా అధ్యక్షుని లెటర్ప్యాడ్పై సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ఈదుల వెంకటరాముడు,గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూములను కొందరు ఆన్లైన్ చేయించుకొని అనుభవంలో లేరన్నారు.వారికి వారి భూమి ఎక్కడుందో తెలియదన్నారు. తమ గ్రామంలోనే భూమి లేని రైతులు,రైతు కూలీలు చాలా మంది ఉన్నారన్నారు.ఇటీవల ఈ భూములను రీసర్వే చేసేందుకు వచ్చిన అధికారులను గ్రామస్తులు అడ్డుకున్నారన్నారు.ఎక్కడో ఉన్నవారికి ఆన్లైన్ చేసిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని చిన్న, సన్నకారు రైతులకు ఇవ్వాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నట్లు తాము జిల్లాకలెక్టర్ను విన్నవించామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నాయకులు రాజశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

– ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు

ఆదోనిలీగల్, జూన్30, ప్రభాతవార్త;

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు సూచించారు. సోమవారం ఆదోని పట్టణంలోని ఎస్కేడీ కాలనీలోని జ్యోతిర్మయి మెమోరియల్ జూనియర్ కాలేజీలో డీయస్పీ హేమలత ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. సెల్ఫోన్లను ఎక్కువగా వినియోగించరాదని, పరిమితంగా వాడాలన్నారు. తెలియని లింకులు, ఏపీకే ఫైల్స్ను క్లిక్ చేయవద్దన్నారు. మదక ద్రవ్యాలైన గంజాయి, గుట్కా, సారాయి వంటి వాటికి జోలికెళ్లరాదన్నారు. చెడు వ్యవసనాల బారిన పడొద్దన్నారు. బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు.

సూగూరు బాలరాజు మృతికి తలారి కోటయ్య కుటుంబీకులే....

– బాలరాజు భార్య రత్నమ్మ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు

మంత్రాలయం, జూన్30, ప్రభాతవార్త;

మంత్రాలయం మండలం సూగూరు గ్రామంలో తలారి తోటయ్య సోదరుడు ఆదాము కుమారుడు వివాహిత మహిళను వేధించాడని, మహిళ తండ్రి బాలరాజుకు తలారి తోటయ్య కుటుంబీలకు గత ఆరు నెలల నుంచి పంచాయతీలు, వాగ్వాదం జరిగి మంత్రాలయం పోలీస్స్టేషన్లో ఇరువురు కేసులు నమోదు చేసుకున్నారు. ఇది జీర్ణియించుకోలేని బాలరాజు మానసిక క్షోభను అనుభవిస్తూ రోజూ ఎంతో బాధపడుతూ ఆదివారం మృతిచెందాడన్నారు. తన భర్త మృతికి తలారి తోటయ్య కుటుంబీలకే కారణమని భార్య రత్నమ్మ మంత్రాలయం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తక్షనమే వారందరిపై కేసు నమోదు చేయాలని కోరింది. మృతుడు బాలరాజు కుటుంబీకులు కన్నీరుమున్నీరై విలపించారు. రత్నమ్మ వెంట వారి బంధువులు, సహచరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో పదవి విరమణ పొందినా.. విరమణ లేని ఆదికారి...!

(మొదటి పేజీ తరువాయి) : ఆవుట ్సోర్సింగ్ ఉద్యోగిగా కొనసాగుతూ అది కాస్త గడువు ముగిసింది అన్న విషయం దేవస్థానం ఉన్నతాధికారికి తెలసునో లేదో కాని పదవి విరమణ పొందిన ఉద్యోగులను తిరిగి రి జాయినింగ్ అవ్వడం నిలుపుదల చేయడం జరుగుతుంది అన్న విషయం ఈ ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగికి కూటమి ప్రభుత్వం ఉత్తర్వులైన అమలు జరుగుతాయే లేదో వెచిచూడాల్సి ఉంది.ఈ విషయంపై క్షేత్రపాలనాధికారి సమగ్ర సమాచారంను అరాతీసి,విచారణ జరిపి మల్లన్న ఆదాయంకు బారం కాకుండా సరియైన నిర్ణయంను తీసుకుంటే బాగుంటుందని క్షేత్ర ఉధో్యగులు కొరుతున్నారు.

ఘనంగా కలియుగ వైకుంఠవాసుడి బ్రహ్మోత్సవం

– జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ వేడుకలు – వైభవంగా స్వామివారి ఊరేగింపు – నృత్యాలతో అలరించిన చిన్నారులు, బాలికలు

గడివేముల, జూన్30, ప్రభాతవార్త;

మండలంలోని బిలకలగూడూరు గ్రామ సమీపంలోని జిందాల్ బాలాజీ ఆలయం వద్ద సోమవారంనాడు శ్రీ కలియుగ వైకుంఠవాసుడి వార్షిక బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహించారు. జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఉదయం స్వామివారికి అభిషేకం స్వామివారిని పల్లకిలో ఉంచి ఆలయ పరిసర ప్రాంతాల్లో ఊరేగించారు. స్వామివారి పల్లకి ముందు చిన్నారులు, బాలికలు నృత్యాలతో అలరించారు. ఉదయం 8 గంటలకు వీధి ఉత్సవం, 10 గంటలకు అంకురార్పణం, ధ్వజారోహణం, 11;30 గంటలకు అభిషేకం, మధ్యాహ్నం 2;30 గంటలకు కళ్యాణ మహోత్సవం, సాయంత్రం 4;30 గంటలకు శాంతిహోమం, 6;30 గంటలకు వీధి ఉత్సవం, రాత్రి 8 గంటలకు పూర్ణాహుతి వేద ఆశీర్వచనం కార్యక్రమాలు జరిగాయి. కలియుగ వైకుంఠవాసుడి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. కలియుగ వైకుంఠవాసుడి దర్శనార్థం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. జిందాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం యూనిట్ హెడ్ నవనీత్కుమార్ చౌహాన్, టెక్నికల్ హెడ్ సంజయశర్మ, హెచ్ఎఆర్ హెడ్ కుమార్, వినీతిసిన్హా, సీఎస్ఆర్ హెడ్ రవికుమార్, సీఎస్ఆర్ సిబ్బంది భాస్కర్, విజయలక్ష్మి, జిందాల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటలో రసం పీల్చే పురుగు పట్ల జాగ్రత్తలు అవసరం

– పొలాలలో పర్యటించిన వ్యవసాయశాఖ అధికారులు

గోనెగండ్ల, జూన్30, ప్రభాతవార్త :

ప్రస్తుతం వర్షాలు లేక పత్తిపంట తెగుళ్ల బారిన పడుతుందని ఇప్పటికే పేనుబంక, పచ్చదోమ, తెల్లదోమ తెగుళ్ల పంటకు ఆశించాయని ఏడీఏ మహమ్మద్ ఖాద్రి, ఏవో హేమలత అన్నారు. సోమవారం వారు మండలంలోని పలు గ్రామాలలోని పంటలను పరిశీలించారు. పత్తి పంటను మండలంలో దాదాపు 20వేల ఎకరాల పైగానే సాగు చేశారని వారు గుర్తించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాల గ్రామాలలో ఎండ వేడిమికి పత్తి పంటకు ఎర్రతెగులు, పచ్చదోమ, పేనుబంక సోకి పంట దెబ్బతిన్నాయని వారన్నారు. అయితే దాదాపు వేయ్యి ఎకరాల పైగానే ఎండవేడిమి తాళలేక పంటకు ఎర్రతెగులు సోకిందని వారు తెలిపారు.దోమల నివారణకు ఎకరం పొలంలో 60 చొప్పున తెలుపు,పసుపు,మరియూ నీలం రంగు జిగురు అట్లలను పొలంలో అక్కడక్కడ ఏర్పాటు చేసుకోవాలన్నారు.వాటి నివారణకు మొదటి దశలో వేపనూనె 5 మిల్లిలీటర్లను ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.ఉధృతి ఎక్కువగా ఉంటే 1.5గ్రాముల డైఫెన్ ధూరియాన్లేదా 0.6గ్రాముల పిప్రోనిల్ 40శాతం మకిమే ఇమిడాక్లోప్రైడ్ 40 శాతం లేదా 1.5 గ్రాముల ఇథోఫెన్ ప్రాక్స్ 6శాతం మరియూ డైపేంటూరియన్ మిశ్రమంను లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని పత్తి రైతులకు సూచించారు.నివారణ కోసం 14.0.35 మందును ఒక లీటర్ నీటికి 5గ్రాములు కలుపుకొని సాయంత్రం వేళలో పిచికారి చేసుకోవాలని ఈ పిచికారి తరువాత ఐదు రోజులకు ఫార్ములేషన్ 4లేదా ఫార్ములేషన్ 6లను ఒక లీటర్ నీటికి 5గ్రాములు కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు.

కురువలను చిన్నచూపు చూస్తున్న మంత్రాలయం టీడీపీ అధిష్టానం

– కురువలకు సముచిత స్థానం కల్పించడంలో పార్టీ అధిష్టానం విఫలం – తన సొసైటీ డైరెక్టర్ పదవికి రాజీనామా చేస్తా – కురువ సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి, కౌతాళం మండల కురువ సంఘం అధ్యక్షులు కురువ వీరేష్

కౌతాళం, జూన్30, ప్రభాతవార్త;

మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపీ అధిష్టానం చిన్నచూపు చూస్తోందని కురువ సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి, కౌతాళం మండల కురువ సంఘం అధ్యక్షులు కురువ వీరేష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉన్న ఏడు సహకార సంఘాల సొసైటీలలో కురువలకు ఒక్క సొసైటీ చైర్మన్ పదవి ఇవ్వకుండా అవమానపరిచిన టీడీపీ పార్టీ అధిష్టానానికి, నియోజకవర్గ నాయకత్వానికి అభినందనలు తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గంలో 30 వేల నుంచి 35 వేల దాకా కురువ ఓటర్లుగా ఉన్నారని, ఇంతమంది ఓటర్లు ఉన్న నియోజకవర్గ నామినేటెడ్ పోస్టులకు అర్హత కల్పించకుండా చిన్నచూపు చూడడం తగదని హెచ్చరించారు. గత ప్రభుత్వ పాలకులు కురువలకు మండలస్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో కూడా పదవులు కల్పించారన్నారు. ఇప్పుడన్న మంత్రాలయం టీడీపీ అధిష్టానం దాన్ని ఒక్కసారి గుర్తు చేసుకుని, నాలుగు మండలాల్లో అవకాశం ఉన్నచోట కురువలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. లేనిపక్షంలో టీడీపీ పార్టీకి తీవ్ర నష్టం కలిగే ప్రభావం ఉందన్నారు. తనకు సొసైటీ డైరెక్టర్గా అవకాశం కల్పించినా ఆ పదవికి తాను రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో కురువలను ఇలాగే చిన్నచూపు చూసుకుంటూ పోతే తగిన మూల్యం చెల్లించుకుంటారని

స్థానిక సంస్థ ఎన్నికలలో బిజెపి పోటీ చేస్తుంది

– మానపాటి రాకతో బిజెపి బలపడుతుంది

నందికొట్కూరు,జూన్ 30,ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గంలో కూటమి ఆధ్వర్యంలో బిజెపి మానపాటి శ్రీనివాస గౌడ సారధ్యంలో నియోజకవర్గంలో బిజెపి పోటీ చేస్తుందని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు డా.అభిరుచి మధు అన్నారు. మానపాటి శ్రీనివాస గౌడ కాంగ్రెస్ పార్టకి రాజీనామా చేసి సోమవారం డా.అభిరుచి మధు సమక్షంలో భారీ అనుచ రవర్గంతో బిజెపిలో చేరడంతో ఆయనకు కండు

వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బిజెపి నాయకులకు కార్యకర్తలు భారీగా ర్యాలీ నిర్వహించి



జిల్లా నాయకులకు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఎన్నికలలో టిడిపి,బిజెపి, జనసేన కూటమి ఏర్పడిన రోజే చంద్రబాబునాయుడు విజయం మనదే అని ప్రకటించారన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, పోలవరం, రాష్ట్ర రాజధాని వేగవంతంగా పూర్తి అవుతాయని, సమర్థ వంతమైన ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, ఇప్పటికే ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశల వారిగా అమలు చేస్తున్న రన్నారు. గత ప్రభుత్వ పాలనలో హత్యలు, దోపిడీలు, అవినీతి, కేసులు పెట్టడం వంటి వేధింపులతో రాష్ట్రాన్ని నాశనం చేశారని, పరిశ్రమలు రాక వచ్చిన పరిశ్రమలు పారి పోవడంతో నిరుద్యోగ సమస్య పెరిగి పోయింద న్నారు. అనంతరం శ్రీనివాసగౌడ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీలో ఇమడలేక కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను బిజెపిలో చేరారని నియోజవర్గంలోని ప్రతి గ్రామం తిరిగి బిజెపిని బలోపితం చేస్తానని ఆయన తెలిపారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

కర్నూలు విద్య,జూన్ 30, ప్రభాతవార్తః విద్యార్థులు చదువుతో పాటు స్ఫూర్తిదాయకంగా ఉండే అలవాట్లు కొనసాగిస్తునే ఇతరులకు మార్గదర్శకంగా ఉండేలా నడుచుకోవాలని ఎన్‌సిసి లెఫ్ట్ కల్నల్ బిఎస్ ప్రసాద్ సూచించారు. స్థానిక మాదవ నగర్‌లోని నారాయణ పాఠశాలలో క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాషా ఆదేశాల మేరకు

సోమవారం ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ ఆధ్వర్యంలో నాయకత్వ లక్షణాల అంశంపై సదస్సు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం గత రెండు రోజుల క్రితం నాయకత్వం ఎన్నికల్లో ఎన్నికైన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా హౌస్‌సా ్లస్ బ్యాడ్జీలు బహుకరించారు. ఈసందర ్భంగా విఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరిలో నాయకత్వ లక్షణాలు పుష్కలంగా ఉంటాయని వారిని తరుచు బహిర్గత చేస్తేనే విద్యార్థుల బలహీనతలు తెలుసుకోవచ్చన్నారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యార్థుల మధ్యనే పోటీ తత్వం పెరిగిందని తన పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రుల జాగ్రత్త వహించాలని నాయకత్వానికి జరిగిన మాక్ ఎలక్షన్స్‌లో స్కూల్ స్పెషల్ లీడర్ ఎన్నిక కొరకై హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్‌తో విభాగాల్లో సీనియర్, జూనియర్లకు అగ్ని త్రిశూల్ నాగ్ ఫృద్వి కేటగిరిలకు ఎన్నికైన విద్యార్థులతో తమ విధుల పట్ల ప్రతిజ్ఞ చేయించి అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా బ్యాటరీలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో హైస్కూల్ కో ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, స్టాఫ్‌స్కిల్ రీజనల్ కో ఆర్డినేటర్ ప్రకాష్, ఏడి వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీలు పాల్గొన్నారు.

జవాన్‌కు న్యాయం చేయండి

– గురురాజారావు స్వామి

నందవరం, జూన్ 30, ప్రభాతవార్తః దేశ భద్రత దేశ ప్రజల కోసం అనునిత్యం రాత్రి పగలు దేశ సరిహద్దుల్లో కుటుంబాలను వదలి పోరాడుతున్న వ ్యక్తికి ప్రాణాలకు లెక్కచేయకుండా బిఎస్‌ఎఫ్ జవాన్‌గా పనిచేస్తున్న ఖలీల్‌కు రెవిన్యూ అధికారులు న్యాయం చేయండి అని దేశాన్ని నెట్వర్కు అధినేత గురురాజరావు దేశాయ్ అన్నారు.

సోమవారం మండల కేంద్రమైన నందవరం రెవిన్యూ కారా ్యలయం నందు ఆయన తహశీల్దార్ కే శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గురుజాల రెవిన్యూ పరిధిలోని సర్వేనం.198బి1 ఖాతా నం.330లో 2 ఎకరాల వ్యవసాయ భూమి షేక్ నబూబి పేరు. ఆర్వోఆర్. అడంగల్, పట్టాదారు పాసుబుక్కు కలదు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న రీ సర్వే జరిగిన తరువాత ఆ భూమిని 1-32 సెంట్ల భూమిగా ఎల్‌పిఎం నం.1228 ఇచ్చారు. ఈ విషయం పలు మార్లు కలెక్టర్ కార్యాలయానికి రెవిన్యూ కార్యాలయం అశయించినా ఫలితం లేకపోయింది. ఆయన సోషల్ మీడియాలో విడియోరూపంగా విడుదల చేశారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు జవాన్ సమస్యను 15 రోజుల్లో పరిష్కరించాలని ఆయన కోరారు. రెవిన్యూ కార్యాలయంలో జవాన్‌కే ఈ విధంగా ఉంటే సామాన్య మానవులు పరిస ్థితి ఏవిధంగా ఉంటుందని రెవిన్యూ అధికారి ప్రశ్నించారు. తక్షణమే పేద ప్రజలకు వచ్చిన సమస్యలపై న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో షాదిక్, శివ, దానియేలు, ప్రజలు పాల్గొన్నారు. మండల రెవిన్యూ అధికారి వివరణ: మండల రెవిన్యూ అధికారి కె శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో రీ సర్వే జరిగినా గ్రామాలను సందరి ్శంచే సమయంలో ఈసమస్య మా దృష్టికి వచ్చిందని 1.32 ఎకరాల సెంట్ల భూమిని రీ సర్వే మళ్లి చేయించి 1-96 ఎకరాల సెంట్ల భూమిగా వెబ్లాంలో చేరుస్తామని హామి ఇచ్చారు.

ప్రతిభ గల విద్యార్థికి చేయూత

పత్తికొండ,జూన్ 30,ప్రభాతవార్త: ఇటీవలల ఇంటర్ ఫలితాలలో మట్టిలో మణిక్యం మోడల్ స్కూల్ విద్యార్థిని మండ్ల స్రవంతి బైపిసిలో 974 మార్కులు సాధించింధి. పత్తికొండ నియోజకవర్గం బురుజుల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జీవిస్తూన్న స్రవంతి పై చదువులు చదివి డాక్టర్ కావాలన్న ఆశ ఉన్న ఆర్థిక స్థోమత లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉంది.ఎవరైన దాతలు సహాకరిస్తే నీట్ కోచింగ్‌కు వెళ్ళి మెడిసన్ సీట్ సాధించాలని తెలుపడంతో దాతలు ముందుకు

వస్తున్నారు. సోమవారం వాల్మీకి ఉపేందర్ నాయుడు ఆర్థిక సహాయం అందజేశారు.జ అలాగే మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రొపెషనల్ వింగ్ ప్రశిడెంట్ బోయ సురేష్‌నాయుడు దాతల సమాకారంలో హైదరాబాద్‌లోని చైతన్యలో చేర్పించారు.

గడివేముల పీహెచ్‌సీని తనిఖీ చేసిన ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రాం ఆఫీసర్

గడివేముల, జూన్30, ప్రభాతవార్త; మండలకేంద్రమైన గడివేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రాం ఆఫీసర్ డా.అంకిరెడ్డి తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులను, రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన ఆయన కొత్తగా నిర్మించిన హెల్త్ బ్లాక్‌ను పరిశీలించారు. ఎల్‌డీ కంప్యూటర్, సీనియర్ అసిస్టెంట్ వారు చేయాల్సిన పనులను ఈహెచ్‌ఆర్ డేటాను ప్రతిరోజూ ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. ఈయన వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

– పదవి విరమణ పొందిన మనోహర్‌కు ఘనసన్మానం

పాములపాడు రూరల్, జూన్ 30, ప్రభాతవార్తః పాములపాడు భారత తపాలా కార్యాలయంలో తపాల గ్రామీణ ఉద్యోగిగా మనోహర్ 45 సంవత ్సరాలు పనిచేసి సోమవారం పదవి విరమణ పొందారు. మనోహర్‌కు పాములపాడు పోస్టుమాస్టర్ మనోజ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది, పాములపాడు

సర్పంచ్ మేకల భాగ్యమ్మ, నాయకులు మధుసూధన్‌రావు, సీనియర్ పాత్రికేయులు ఖాజామోహిద్దిన్, నాయకులు వెంకటేశ్వర్లు, మేకల భాస్కర్, రాజశేఖర్, నాయకులు గ్రామ ప్రజలు మనోహర్‌ను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ 45 సంవత ్సరాలు గ్రామీణ తపాల ఉద్యోగిగా పాములపాడులో పనిచేసి ఆయన ఉద్యోగ రీత్యా ప్రజలతో ఎంతో స్నేహపూర్వకంగా వ్యహరించి ఎంతో ఆత్మీయులుగా అందరి ప్రేమానురాగాలు పొందారన్నారు. ఉద్యోగపరంగా అంకితభావంతో పనిచేశారన్నారు. సమయపాలనే కాకుండా తపాలా కార్యాలయానికి అత్యధికంగా సమయాన్ని కేటాయించి ప్రజలకు సేవలు అందించడంలో అందరి మన్ననలు పొందారన్నారు. కానీ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరిగా కాబట్టి ఆయన పదవి విరమణ అందరికి బాధకలిగించిందని ఆయన సేవలను కొనియాడుతూ మనోహర్ శేషజీవితం సంతోషంగా గడపాలని ఆయు ఆరోగ్యాలతో గడపాలని వారు అకాంక్షించారు.

జూటూరు గ్రామ రీసర్వేలో అవినీతి అక్రమాలపై విచారణ జరపాలి

పత్తికొండ,జూన్ 30,ప్రభాతవార్త: జుటూరు గ్రామ పంచాయితీ రీసర్వే నందు జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని వైకాపా నాయకుడు మధుసూధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.జూటూరు రీ సర్వేలో భారీగా అవినీతి అక్రమాలు జరుగుతున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కొంత మందికి ఖాతా నెంబర్ లేకున్న

భూమి డివైడ్ చేశారని, అలాగే ఎవరైతే డబ్బులు ఇచ్చారో వాఆరికి ఎలాంటి రికార్డు లేకపోయిన డబ్బులు తీసుకొని ఇష్టానుసారంగా వ్యవహరించారని, కావున రీ సర్వే చేసిన అధికారులపై పూర్తిస్థాయిలో విచారణ చేసి తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో వైకాపా ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆంధోళనలు చేపడుతామన్నారు.

రసవత్తరంగా జరిగిన రాతి దూలం లాగుడు పోటీలు

తుగ్గలి,జూన్ 30,ప్రభాతవార్త: మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో శ్రీకాశిరెడ్డి నాయన స్వామి 20వ ఆరాధన సంధర్భంగా సోమవారం జరిగిన రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలను టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్‌నాయుడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు శ్రీకాశిరెడ్డి నాయన స్వామి ఆరాధన ఉత్సవాలకు

వచ్చిన భక్తులకు వినోదం కలిగించేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో విజేతలైన మోదటి వృషబాల యజమానులకు రూ.40వేలు తిరుపాల్‌నాయుడు అందజేశారు. అలాగే 2వ బహుమతి రూ.30వేలు నగదును దబ్బల ఎనయ్య, మూడో బహుమతి రూ.20 వేలు నగదును చనుగొండ్ల రఫీ, 4వ బహుమతి రూ.15 వేలు నగదును మద్దికెర రామాంజనేయులు, చిట్యాల రామాంజనేయులు, 5వ బహుమతి రూ.10 వేల నగదును తాడూరు అరవ మధు, ఆరో బహుమతి రూ.5 వేలు నగదును కలచట్ల జయకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఏకాశి జయన్న, వాల్మీకి యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఏకాశి సూరన్న, సోసైటి డైరెక్టర్ ఆర్.శ్రీనువాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ హేమాద్రి స్థానికులు పాల్గొన్నారు.

పదవి విరమణ చేసిన పంచాయితీ కార్యదర్శికి సన్మానం

తుగ్గలి,జూన్ 30,ప్రభాతవార్త: మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామ పంచాయితీ కార్యదర్శి చిన్న వెంకటేష్‌కు సోమవారం పదవి విరమణ చేయడంతో ఆయనను మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటి ఎంపిడిఓ ఆఆధ్వర్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా

సత్కారించారు. ఎంపిడివో విశ్వమోహన్ మాట్లాడుతు పదవి విరమణ చేసిన వెంకటేష్ తాను పని చేసిన గ్రామంలో ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా కమిటీ సభ్యులు వెంకటపతి మాట్లాడుతు పంచాయితీ కార్యదర్శి చిన్న వెంకటేష్ తన ఉద్యోగరిత్యా విధులు ఎక్కువగా తుగ్గలి మండలంలోని అన్ని గ్రామాలలో పనిచేసి అందరి మన్ననలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్, ఆర్.ఐ.వెంకటరాముడు, పంచాయితీ కార్యదర్శిలు రాజునాయక్, గోపాలు, నారాయణస్వామి,కార్తీక్ రంగనాథ్, రామకృష్ణ, శివ,రామాంజనేయులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు అంబికా వీఆర్వోలు దేవరకొండ రవి, కాశీ రంగనాథ్, రహిమాన్, సర్పంచులు, ఎం.పి.టి.సిలు పాల్గొన్నారు.

నేలబెలూరంలో వర్షం కోసం పూజలు

కొలిమిగుండ్ల, జూన్ 30, ప్రభాతవార్తః కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న నేలబెలుంలో వర్షం కోసం శ్రీమల్లేశ్వరస్వామి వారికి 108 బిందెల నీళ్ళతో అభిషేకం నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమై నేలరోజులు అవుతున్నా వర్షాలు కురియకపోవడంతో బందార్లపల్లె గ్రామ ప్రజలు సోమవారం 108 బిందెలతో అభిషేకాలు, అర్చనలు అర్చకులు రవిస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. వర్షాలు సకాలంలో కురువాలని ఈప్రాంతం సుభిక్షంగా ఉండాలని మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం, ఇతర పూజలు కుంకు మార్చన, భ్రమరాంబదేవికి నిర్వహించారు.

లిఫ్ట్‌ల ద్వారా సాగునీరు విడుదల చేయాలి

కొత్తపల్లె, జూన్ 30, ప్రభాతవార్తః మండలంలోని శివపురం, సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు విడుదల చేసి ఎండుతు న్న పంటలను కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ స్వాములు నాయక్, ఎన్ సంజీవరాయుడు డిమాండ్ చేశారు. వారు సోమవారం సింగరాజు పల్లెలో మాట్లాడుతూ ముందస్తుగా కురిసిన వర్షాలకు మండలంలో మొక్కజొన్న పంటలను రైతులు సాగుచేశారు. జూన్ నెలలో సరైన వర్షాలు లేక మొక్కజొన్న ఎండిపోతుంది. కృష్ణానది ఎగువ నుంచి

ముందుగానే నీళ్లు వచ్చి శ్రీశైలం ప్రాజెక్టు 865 అడుగులకు పైగా నీరు చేరింది. ముసలమడుగు వద్ద ఉన్న పంప్‌హౌస్‌కు నీరు పుష్కలంగా అందుతున్నాయి. ఇరిగేషన్ అధికారులు వెంటనే ముసలమడుగు వద్ద ఉన్న పంప్‌హౌస్ నుండి శివపురం, సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు విడుదల చేసి శివపురం, సింగరాజుపల్లి, చిన్నగుమ్మడాపురం, పెద్ద గుమ్మాడాపురం, ముసలమడుగు, ఎమ్రతం గ్రామాల్లో రైతులు సాగుచేస్తున్న మొక్కజొన్న పంటను కాపాడాలని డిమాండ్ చేశారు.

వాహనాలు నడిపేవారికి లైసెన్స్ తప్పనిసరి

వెలుగోడు, జూన్ 30, ప్రభాతవార్తః వాహనాలు నడిపేవారు ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్ఐ సురేష్ అన్నారు. సోమవారం వెలుగోడు, మదినా సెంటర్ యందు వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా పలు వాహనాలకు సరైన పత్రాలు లేనివాటికి కేసులు నమోదు చేసి జరిమాన విధించారు. ఆయన

మాట్లాడుతూ వెలుగోడు మండలంలోని తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చి బయటకు పంపరాదని సూచించారు. వారికి డ్రైవింగ్ నందు ప్రావిణ్యం ఉండదు ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి మైనర్ విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు పాటుపడాలన్నారు. ఆయన వెంట హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్, హోంగార్డు రాంనాయక్‌లు ఉన్నారు.

బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్గా హెచ్ చిదానంద

హోళగుంద, జూన్ 30, ప్రభాతవార్తః బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్గా హెచ్ చిదానంద ఎన్నుకోవడం హర్షదగ్గ విషయమని బిజెపి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం హోళగుంద మండలములో భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు హెచ్ చిదానంద సార్ ఒక పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మండల

అధ్యక్షుడు ఏ.ఈ.న్ ప్రసాద్ మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల నుండి బిజెపి పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గతంలో ఆలూరు అసెంబ్లీకి బిజెపి పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేశారని ఈయన బిజెపిలో ఎన్నో ఉన్నత పదవులు అలంకరించారని ఈయన చేసిన సేవలకు రాష్ట్ర పార్టీ గుర్తించి ఈయనను రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నియమించడం జరిగిందని, ఈ సందర్భంగా తెలియజేసినారు. మండల వైస్ ప్రెసిడెంట్ జాన్టీ వీరేష్, కాశీ విశ్వనాథ్ గౌడ్, జనరల్ సెక్రెటరీ మహేష్, ఉలిగన్న, జై గౌడ్ తదితరులు చిదానంద గారిని సన్మానించుకోవడం జరిగింది.

శోభమ్మ కాలనీలో సీసీ రోడ్లకు భూమి పూజ

ఆళ్లగడ్డ, జూన్ 30, ప్రభాతవార్తః ఆళ్లగడ్డ పట్టణంలోని శోభమ్మ కాలనీలో సోమవారం నూతన సీసీరోడ్లకు ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ భూమి పూజ చేశారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి సంవత ్సరకాలం అవుతుందని ఎన్నో అభివృద్ధి పనులు చేసిన కూడ వైసీపీ నాయకులు ఏమి చేశారని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన పథకాలు మీకు కనిపిం చడం లేదా అంటూ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం హామిలన్నింటిని నేరవేరు స్తున్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత ్వం ఆ భారాన్ని మోస్తు కూడ ప్రజలందరికి పథకాలు అన్ని నేరవేరుస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆళ్లగడ్డ ను అభివృద్ధి చేసి చూపిస్తానని రోడ్లు లేని ప్రతి వీధికి రోడ్లు, ఇళ్లు లేని ప్రతిపేదవారికి ఇల్లు కట్టించి ఇచ్చి అభివృద్ధి అంటే ఏమిటో ఆళ్లగడ్డ నుంచి అమరావతికి వరకు తెలిసేలాగ చేసి చూపిస్తానన్నారు.

పిల్లలకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరం

– సాందీపిని విద్యాలయ కరస్పాండెంట్ జోష్న

ఆదోని అర్బన్,జూన్ 30,ప్రభాతవార్త: పిల్లలకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటలు ఎంతో అవసరమని సాందీపిని విద్యాలయ కరస్పాండెంట్ జోష్న అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ సమీపంలో ఉన్న సందీపిని విద్యాలయంలో యాజమాన్యం

విద్యార్థుల కోసం ప్రత్యేకంగా క్లాసికల్ డాన్స్(కూచిపూడి), తబల, పియానో, వైలిన్ శిక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జోష్న మాట్లాడుతూ మన భారతీయ చరిత్రలో ఎంతో ప్రసిద్ధిగాంచిన కూచిపూడి,భరతనాట్యం మరికొన్ని క్లాసికల్ డాన్స్‌లు కనుమరుగైపోతున్నాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత భారతీయులుగా మనపై ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని

నేటి తరానికి వాటిని గుర్తు చేసేలా తమ పాఠశాల పిల్లలకు కూచిపూడి,తబల,పియానో, వైలిన్ వంటి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయం తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె ప్రభాతవార్తతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మినారాయణ,మాస్టర్స్(ట్రైనర్స్) క్లాసికల్ డాన్స్ మాస్టర్ గౌస్, తబల, పియానో, వైలిన్ మాస్టర్ వీరేష్, ఉపాధ్యాయ సిబ్బంది ఈరన్న, షహినాజ్, రాజేశ్వరి, శిరీష, ఉషా, సమీర, నస్రిన్, సునంద తదితరులు పాల్గొన్నారు.

నాగేంద్ర సేవలు అందరికి ఆదర్శనీయం..

కోసిగి, జూన్ 30, ప్రభాతవార్త: ప్రొహిబిషన్, అండ్ ఎక్సైజ్ శాఖలో ఎస్ఐగా విధులు నిర్వహించిన కుమ్మ నాగేంద్ర సేవలు ప్రతి ఎక్సైజ్ ఉద్యోగికి ఆదర్శనీయమని జిల్లా అసిస్టెంట్‌ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణ అన్నారు. కోసిగి ఎక్సైజ్ కార్యాలయంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తు పదవి విరమణ గావించిన సందర్భంగాస్థానికి స్త్రీ శక్తి భవన్‌లో కోసిగి ఎక్సైజ్

సిఐ భార్గవరెడ్డి అధ్యక్షతన ఎస్ఐ నాగేంద్రకు ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏఈఎస్ రామకృష్ణ, ఎమ్మిగనూరు ఎక్సైజ్ సిఐ రమేష్‌రెడ్డిలు మాట్లాడుతూ నాగేంద్ర విధి నిర వ్యాహణలో చిత్తశుద్ధి,అంకితభావంతో పనిచేసేవారన్నారు..ప్రతి ఉద్యోగి విధి నిర వ్యాహణలో అంకితభావం, నిబద్ధత, నిజాయితీతో పనిచేసినప్పుడే అందరి మన్ననలు పొందికలకాలం గుర్తిండి పోతారన్నారు.. అంతేకాక ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ అనేది తప్పనిసరి అని నాగేంద్ర చేసిన సేవలనుకొనియాడారు..ముఖ్యంగా ఎక్సైజ్ శాఖలో పనిచేయాలంటే ఎంతో నిబ్బరం కలిగి ఉండాలని, నాగేంద్ర తన విధుల పట్ల శాఖ నియమాలను ఎప్పటికప్పుడు జిలా ్ల అధికారులకు అందిజేసేవాడన్నారు..ఇక కేసుల విషయంలో రాజీ లేకుండా కేసులను నమోదు చేసేవాడన్నారు.. అనంతరం నాగేంద్రదంపతులకు ఎక్సైజ్ శాఖ తరుపున ఘనంగా సన్మానం చేసారు.. అలాగే వచ్చిన అతిథులందరూ నాగేంద్రను దుశ్శాలువతో, పూలమాలలతో ఘనంగాసన్మానించారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పల్లెపాడు రామిరెడ్డి, కోసిగి ఎక్సైజ్ ఎస్ఐ కార్తీక్, ఎమ్మిగనూరు ఎక్సైజ్ ఎస్ఐ రాయుడు,కోసిగి ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యుల దినోత్సవం

నంద్యాల టౌన్, 30 జూన్, ప్రభాతవార్త: భారతరత్న డాక్టర్ బీసీ.రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యం లో సోమవారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నంద్యాలలోని జయంతా ఫంక్షన్‌హాల్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి

గణియా ముఖ్యఅతిథిగా పాల్గొనగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ఎలెక్ట్ బాలరాజు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, ఏపీ ప్రైవేట్ నర్సింగ్‌హోమ్స్ అధ్యక్షులు ఏవీ.సుబారెడ్డిలు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. కలెక్టర్ రాజకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. డాక్టర్ బీసీ.రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైద్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, మురళీధర్‌రావు, శరత్‌చంద్ర, శేషఫణి, జ్యోతివాణి, ఆశాలత, సరితలతో పాటు సామాజిక సేవలకు గాను ఎంపీవీ.రమణయ్య, చిత్తలూరు రామచంద్రయ్యలకు కలెక్టర్ ఐఎం ఏ వైద్యుల పురస్కారాలను అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజకుమారి నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. డాక్టర్ బాలరాజు, డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ ఐఎంఎం దేశంలో 1928లో ప్రారంభించబడిందని 1750 బ్రాంచీలలో 4లక్షల మంది సభ్యులతో ప్రపంచంలో అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ ఐఎంఏ అన్నారు. అలాగే వైద్యులపై దాడులను అరికట్టేందుకు జాతీయస్థాయిలో వైద్యరక్షణ చట్టం తీసుకు రావాల్సిన అవసరం ఉంద న్నారు. వైద్యులు హరినాథ్‌రెడ్డి, లక్ష్మీ ప్రసన్న, సంజీవకుమార్, సరిత, రామసుబ్బారెడ్డి, రూపేంద్ర నాథ్‌రెడ్డిలు సహకారం అందించారు. వైద్యులతో పాటు వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల వసతిగృహ ప్రవేశానికై విద్యార్థులు దరఖాస్తు చేసుక

ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి..

: అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి. ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

ఆదోని, జూన్ 30 ప్రభాతవార్త :
పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని. : గోనెగండ్ల మండలం, చిన్న మర్రివీడు గ్రామానికి చెందిన పి. రోజూ గారి, తన భర్త అయిన రవి

(మరణించిన) పేరుపై ఉన్న ఖాతా నం.847 లో నమోదైన 2 ఎకరాల భూమిని తన పేరుపై ఆన్‌లైన్‌లో నమోదు చేయించవలెనని అర్జీ సమర్పించారు. నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన సంసోను సంబంధించి తనకు ముగ్గురు కుమార్తెలు ఇద్దరు కూతుర్లు ఆదోని బాలికల పాటలశాల ఎస్సీ హాస్టల్ నందు చదువుతున్నారు. ప్రస్తుతం చిన్న కూతురుకు ప్రతిభ 5వ తరగతి ప్రవేశం కొరకు డాక్టర్"బి.ఆర్. అంబేద్కర్ గురుకుల ప్రవేశం పరీక్ష రాయటం జరిగినది ర్యాంక్ 4990 వచ్చినది. హాస్టల్ సీటు రాలేదు, మేము తరచుగా వలసలకు వెలుచుంటాం పిల్లల చదువుకు ఆటకం వస్తున్నది, దయతో హాస్టల్ సీటు కేటాయించాలని అర్జీ సమర్పించుకున్నారు... ఆదోని డివిజన్ పరిధిలో చాలా సంవత్సరాలుగా జింకల బెడద ఎక్కువ గా ఉన్నదని. రైతుల వేసిన పంటలను నాశనం చేస్తున్నాయని. దయతో జింకల బెడద నుండి కాపాడాలని వాటి కొరకు జింకల ప్రత్యేకమైన పార్క్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మల్లయ్య అయ్యప్ప అర్జీ సమర్పించుకున్నారు... ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ బాలకృష్ణారెడ్డి, డిఎల్పిఓ తిమ్మక్క, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, ఆర్టీసీ డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, ఆదోని డివిజన్ వ్యవసాయశాఖ అధికారులు బాల వర్ధి రాజు,ఆర్టీవో పరిపాలన అధికారి రమాదేవి, ఉప తహశీల్దారు బాబు, పౌర సరఫరాల శాఖ ఉప తహశీల్దారు రుద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోండి

దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టే విధంగా చర్యలు చేపట్టండి : జాయింట్ కలెక్టర్

కర్నూలు, హాస్పటల్ జూన్ 30 ప్రభాతవార్త :
డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జాతీయ డెంగ్యూ మాసోత్సవాలకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నీటి నిల్వ ఎక్కడంటే అక్కడ ఉండడంతో వివిధ రకాల దోమలు పెరుగుతాయని, వీటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవడంతో దోమలు గుడ్లు పెట్టకుండా ఉంటాయన్నారు.. పారిశుధ్యం, ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్ పనులు ప్రతి

గ్రామంలో జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బొండాలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు, రాతిరుబ్బరోళ్ళు, పనికి రాని ఎయిర్ కూలర్స్ ఉంచుకోవడం వల్ల నీరు చేరి దోమలు పుట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. రోడ్లు మీద గుంతలు ఉన్న చోట నీరు చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున అటువంటి చోట నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు లీకేజీ ఉన్న ప్రదేశాల్లో ఫ్లష్ వాటర్ లో మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున పైప్ లైన్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

కల్లూరు సింగిల్ విండో చైర్మన్‌గా దేవులంకాటి శేఖర్

కర్నూలు ప్రభాతవార్త జూన్, 30 ప్రతినిధి :
పర్ల గ్రామానికి చెందిన దేవులంకాటి శేఖర్ ఎన్నికైన సందర్భంగా పర్ల గ్రామ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితా రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పర్ల ఎంపిటిసి మేకల శేషన్న గారు మాట్లాడుతూ కష్టపడే కార్యకర్తలను గుర్తించి వారికి సముచిత స్థానాన్ని కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ముందు ఉంటుందని, అదే విధానాన్ని గౌరు దంపతులు కొనసాగిస్తున్నారని కొనియాడారు. దేవులంకాటి శేఖర్ గారు మాట్లాడుతూ ఇచ్చిన పదవికి శక్తి వంచన లేకుండా కృషి చేసి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని, గౌరు దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పేద విద్యార్థినికి వరంగా మారిన పీ4

: ఎంపీ నాగరాజు కృషితో పీ 4 కింద ఉచితంగా విద్యను అందించేందుకు ముందుకు..

కర్నూలు జూన్, 30 ప్రభాతవార్త ప్రతినిధి :
ఉచితంగా అందనున్న డిగ్రీ విద్య తో పాటు , సివిల్స్ కోచింగ్, వసతి, భోజన సదుపాయం ..అకాడమీ చైర్మన్ ని సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ ...ఎంపీ నాగరాజు , అకాడమీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపిన విద్యార్థిని ,ఆమె తల్లితండ్రులు రాష్ట్రంలోని పేద కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు తీసుకోచ్చిన పీ4 కర్నూలు జిల్లాలో ఓ నీరు పేద విద్యార్థినికి వరంగా మారింది.. ఎంపీ నాగరాజు కృషితో పీ4 కింద విద్యార్థినికి ఉన్నత చదువులు ఉచితంగా అందించేందుకు ఓ ప్రయివేట్ కళాశాల ముందుకు వచ్చింది.. ఆదోని మండలం పెద్ద హరివనం గ్రామానికి చెందిన విద్యార్థిని నిర్మలది నిరు పేద కుటుంబం..ఆమె తల్లితండ్రులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు.. నిర్మల 2023లో పదవ తరగతి పరీక్షల్లో 600కు గాను 537 మార్కులు సాధించింది.. అయితే పై చదువులు చదివించడానికి ఆర్థిక స్థోమత లేక తల్లితండ్రులు బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నంచారు.. విషయం తెలుసుకున్న అప్పటి కలెక్టర్ సృజన నిర్మలను చదివించేందుకు కృషి చేసి ఆస్పరి లోని కస్తూరిబా గాంధీ కళాశాల లో ఇంటర్మీడియట్ లో చేర్పించారు.. ఇంటర్ లో 1000 మార్కులకు గాను 966 తెచ్చుకొని ఔరా అనిపించింది.. అయితే నిర్మల ఐపిఎస్ లక్ష్యయ సాధనే తన జీవితాశయమని అందుకు తగిన చదువుకు సహకారం అందించాలని సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ ని కలిసి అభ్యర్థించింది..దీంతో ఆయన ఈ విషయాన్ని ఎంపీ నాగరాజు దృష్టి కి తీసుకెళ్లారు..దీని పై స్పందించిన ఎంపీ హైదరాబాద్ లోని 21వ సెంచరీ ఐ.ఏ.ఎస్ అకాడమీ వారితో మాట్లాడి నిర్మలకు పీ 4 కింద ఉచిత విద్యను అందించాలని కోరగా... డిగ్రీ ఉచిత చదువు తో పాటు , సివిల్స్ కోచింగ్ , వసతి, భోజన సదుపాయం ఉచితంగా అందించేందుకు అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రసాద్ ముందుకు వచ్చారు... ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు గారు ప్రారంభించిన పీ 4 కార్యక్రమం క్రింద

ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యం తో ఉన్న నిర్మలకు ఉన్నత చదువులకు సహకారం అందిస్తున్నందుకు చాలా సంతోషం గా ఉందన్నారు..పీ 4క్రింద తన సాయశక్తుల మేర అవసరం ఉన్న వారికి సహాయ సహకారాలు అందిస్తున్నాని, ప్రతి ఒక్కరు ముఖ్య మంత్రి ప్రారంభించిన పీ 4లో భాగస్థులై ఆపన్నులకు తమ వంతు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రసాద్ ,అకాడమీ డైరెక్టర్లు వరుణ్, వేణు, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ విద్యార్థిని నిర్మల ఆమె తల్లితండ్రులు పాల్గొన్నారు..

సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు..

: నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ..

: ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు

కర్నూలు జూన్, 30 ప్రభాతవార్త : నగరపాలక సంస్థ;సోమవారం ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని, ఒకవేళ జాప్యం జరుగుతుంటే దానికి కారణాలేంటో సంబంధిత అర్జీదారుడికి స్పష్టంగా వివరించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు చేసేందుకు సహకరించాలి

: మెడికల్ కాలేజీ వద్ద షాపుల యజమానులతో మాట్లాడిన మంత్రి టి.జి భరత్

కర్నూల్ హాస్పిటల్ జూన్ 30 ప్రభాతవార్త
కర్నూలు నగరంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వద్ద రోడ్డు వెడల్పు చేసేందుకు సహకరించాలని.. షాపుల యజమానులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. మెడికల్ కాలేజీ బయట షాపులు ఉన్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. షాపుల నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. పలువురు మృతి చెందిన విషయాన్ని వారికి మంత్రి టి.జి భరత్ వివరించారు. ఈ షాపులు కోల్పోతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా షాపులు ఇస్తామని భరోసా ఇస్తున్న విషయాన్ని వివరించారు. 25 సంవత్సరాల పాటు నెలకు 300 రూపాయలు అద్దె చెల్లించేలా షాపులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కొన్నినెలలుగా ఈ విషయంపై తాను మాట్లాడుతున్నానని అయినప్పటికీ ఇంకా ఒప్పుకోకపోతే ఎలాగన్నారు. షాపులు కోల్పోయినా ప్రత్యామ్నాయం చూపుతున్నామని ఈ విషయంలో ఎలాంటి ఆందోళనవద్దని మంత్రి టి.జి భరత్ వారికి అర్థమయ్యేలా చెప్పారు. రోడ్డు విస్తీర్ణానికి సహకరించాలని ఆయన కోరారు.

త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో.భారీ నగదు, నకిలీ బంగారం స్వాధీనం

కర్నూలు, హాస్పిటల్ జూన్ 30 ప్రభాతవార్త :
తక్కువ ధరకు బంగారం ఇస్తామంటూ కోట్లాది రూపాయల మోసం చేసిన ముఠాను కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, నెల్లూరు, కర్నూలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి నకిలీ బంగారు బిస్కెట్లు, లక్షలాది రూపాయల నగదు, పోలీస్ యూనిఫామ్స్, వాకీటాకీలు, హ్యాండ్ కఫ్స్ సహా అనేక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు.ఫిర్యాదు వివరాలు: విజయవాడకు చెందిన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అనే వ్యక్తిని తక్కువ ధరకు బంగారం ఇస్తామని నమ్మించి.ఈ ఏడాది మార్చిలో కర్నూలులోని పావని లాడ్జ్ లో ముద్దాయిలు బెదిరించి రూ. 50,000 నగదు తీసుకున్నారు. అంతకుముందే బ్యాంక్ ద్వారా, నగదు రూపంలో మొత్తం రూ.7.32 కోట్లు వసూలు చేశారు. నెల్లూరు సోదాలు: జూన్ 26న నెల్లూరు జిల్లా కావలిలోని దేవరకొండ సుధీర్ ఇంటిపై పోలీసులు దాడి చేశారు. ఇంటిలో నాలుగు తప్పించుకునే మార్గాలు ఉన్నాయని గుర్తించారు. సోదాలో 2 క్యాష్ కౌంటింగ్ మెషీన్లు, 2 పోలీస్ లారీలు, 1 హ్యాండ్ కఫ్స్, పెద్ద కత్తి, 5 మొబైల్స్, 2 వాకీటాకీలు, 2 పోలీస్ యూనిఫామ్స్, రూ.

40,000 నగదు, నంబర్ లేని బోలెరో వాహనం స్వాధీనం చేసుకున్నారు. కర్నూలు అరెస్టులు: తదుపరి దర్యాప్తులో స్పెషల్ టీం ఏర్పాటు చేసి జూన్ 30న కర్నూలు టౌన్ దేవనగర్ లోని లీలీ9 లాడ్జ్ లో ముద్దాయిలను అరెస్ట్ చేశారు. వారివద్ద 4 చిన్న ఫోన్లు, 3 స్మార్ట్ ఫోన్లు, 16 చిన్న బంగారు బిస్కెట్లు, 15 పెద్ద బిస్కెట్లు, రూ.6 లక్షల నగదు, 3 కార్లు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్నవారు: మరిన్ని ముద్దాయిలు అయిన దేవరకొండ సుధీర్, పీటర్ పాల్, శివకుమార్ రెడ్డి పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపు కొనసాగుతోంది.పోలీసుల హెచ్చరిక: "అసలు లావాదేవీలపై నమ్మకం ఉంచకండి. అసలు బంగారం లావాదేవీలకు అధికారిక మార్గాలు మాత్రమే ఉపయోగించాలి. తక్కువ ధరకే బంగారాన్ని ఇస్తామని చెప్పి కేటుగాలను నమ్మవద్దన్నారు. మోసగాళ్ల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించండి" అని కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ మూడో పట్టణ సిఐ శేషయ్య,కర్నూల్ వన్ టౌన్ ఇన్చార్జి సీఐ నాగ శేఖర్,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

తప్పిపోయిన పిల్లవాడిని తల్లిదండ్రులకు అప్పగించిన సీఐ

పోలీస్ శాఖ లోనే తనదైన శైలిలో ప్రజలకు సేవలు

ఆత్మకూరు జూన్ 30 ప్రభాతవార్త : పోలీస్ శాఖలో తనదైన శైలిలో ప్రజలకు అనేక సేవలు అందిస్తూ ఒకవైపు ప్రజాభిమానం మరోవైపు శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా ఉంచి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటన జరిగిన మరుక్షణమే మేమున్నామంటూ ప్రజలకు మనోధైర్యాన్ని అందిస్తున్న ఆత్మకూరు అర్బన్ సీఐ రాము సేవలకు పట్టణ ప్రజలు సలాం కొడుతున్నారు సోమవారం పట్టణంలో సంత మార్కెట్ సమీపంలోని ఆసర్ మసీద్ సమీపంలో నివాసముంటున్న మీర్ కరీం, మిర్ కైరున్ బి దంపతుల కుమారుడు అంబేద్కర్ సర్కిల్లో ఒంటరిగా ఏడ్చుకుంటూ నిలిచిన విషయాన్ని అక్కడున్న కొందరు వ్యక్తులు ఆత్మకూరు అర్బన్ సీఐ రాముకు సమాచారం అందించడంతో వెంటనే బ్లూ కోర్ట్ పోలీసులు అక్కడికి చేరుకొని తప్పిపోయి తల్లిదండ్రుల నివాసం కనుక్కోలేక ఏడ్చుకుంటూ ఉన్న పిల్లవాడిని వెంటనే పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారు సిఐ రాము సోషల్ మీడియాలో పిల్లోడి ఫోటోతో వివరాలను కనుక్కునేందుకు మీడియా గ్రూపులో పెట్టడంతో వెంటనే తల్లిదండ్రులకు చేరేవరకు ఆ ఫోటో వెళ్లడంతో వెంటనే పిల్లవాడి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కి వెళ్లి సీఐసమక్షంలో తమ పిల్లవాడిని తల్లిదండ్రులకు అప్పగించడంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు పోలీస్ శాఖలో ప్రజలకు అధికారులకు తమదైన శైలిలో సేవలందిస్తూన సిఐ రాముకు పోలీస్ శాఖకు తప్పిపోయిన పిల్లవాడిని అప్పగించిన తల్లిదండ్రులు పట్టణ ప్రజల తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

మొహర్రం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి..

– ఆయా గ్రామాల ప్రజలకు సిఐ మంజునాథ్ కౌన్సిలింగ్..

కోసిగి, జూన్ 30, ప్రభాతవార్త
రానున్న మొహర్రం పండుగను గ్రామాల్లో అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ మంజునాథ్ అన్నారు..మొహర్రం పండుగను పురస్కరించుకునికోసిగి ఎస్ఐ హనుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల పెద్దలకు స్థానిక సర్కిల్ కార్యాలయంలో సిఐ కౌన్సిలింగ్ ఇచ్చారు.. పండుగనుగ్రామంలో అందరూ ఐక్యంగా జరుపుకోవాలని అహంకారానికి, ఘర్షణలకు, పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ముఖ్యంగాపండుగంటే ఆనందోత్సవాల మధ్య జరుపుకునే సంబరం..కానీ దీనిని ఆసరాగా చేసుకుని ఏమైన అల్లర్ల జరిగితే పరిణామాలు కఠినంగా ఉంటాయని,ఇక పీర్లను పట్టే సమయంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోరాదని సూచించారు.. గ్రామాల్లో జరిగే మొహర్రం పండుగకు అనుమతి కావాలంటేగ్రామ పెద్దలు పూచికత్తుగా ఉండాలన్నారు.. అనంతరం మండలంలోని పల్లెపాడు, చిన్నభూంపల్లి, కందుకూరు, తుమ్మిగనూరు, అగసనూరు, చిర్తనకల్లుగ్రామ పెద్దలతో మాట్లాడి ఎలాంటి సంఘటనలు జరుగకుండా చూసుకుంటామని పూచీకత్తును రాయించుకున్నారు..

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస..!

: వైస్ చైర్మన్ దయాసాగర్ మధ్య మాటల యుద్ధం
: షాడో (ఎమ్మెల్యే) కు భయపడేది లేదన్న వైస్ చైర్మన్ ఆరోపణలు...
: సవాళ్లతో ముగిసిన సమావేశం

ఎమ్మిగనూరు, జూన్ 30 ప్రభాతవార్త :
ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస గా సాగింది. సోమవారం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశం నిర్వహించారు. ముందుగా అజెండా అంశాలు అన్ని ఆమోదించారు. 31 అంశం ఆమోదంపై వివరణ ఇస్తూ వైస్ ఛైర్మన్ నజీర్ ఆహ్మద్ గత టౌన్ ప్లానింగ్ అధికారి తప్పు దోవ పట్టించడంతో అంశం ఆమోదించామని చెప్పుకొచ్చారు. అలాగే దాదాపు 55 రోజులుగా సమ్మె కొనసాగిస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను కలెక్టర్ , ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కమీషనర్ ను కోరారు. లేని పక్షంలో తమ పార్టీ ఇంచార్జీ బుట్టా రేణుక సూచనలతో ఆందోళను ఉధృతం చేసి కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం ఇటివల పార్టీ ఫిరాయింపు కౌన్సిలర్ దయాసాగర్ మాట్లాడుతూ పురపాలక సంఘాల అభివృద్ధికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎంతో సహకరిస్తున్నారనీ, ప్రధానంగా ఆర్థిక సంఘం నిధులు తదితర పథకాలు అమలు చేస్తోందన్నారు. ఇక 2023 లో తీర్మానం నం. 485 నేడు రద్దు కు ఆమోదం తెలపడం ఇందుకు తమ కూటమి ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి పరిశీలించి అంశం రద్దు కు ఉంచడం జరిగిందని కాని గత వైసీపీ నాయకులు, అధికారులు రూ. 9 లక్షలు అప్పణంగా పుచ్చుకోని స్మశాన వాటికలో రోడ్డు ఏర్పాటు అంశాన్ని ఆమోదించారన్నారు. దీంతో వైస్ చైర్మన్ రుజువులు లేని ఆరోపణలు చేయరాదని అంటూ ఆసమయంలో మీరు ఉన్నారనీ అప్పుడు అభ్యంతరం ఎందుకు చేయలేదని అన్నారు. కళ్లు మూసుకుని ఉన్నారా.. అర్థం లేని ఆరోపణ చేయడం సబబు కాదన్నారు. ఇక బిజేపీ కండువా వేసుకుని మాట్లాడేందుకు అర్హత లేదన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పాల్గొన లేదని అలాంటప్పుడు ఎలా బిజేపీ కండువా కప్పుకున్నారు. కూటమి అయితే మూడు కండువాలు కప్పుకోవాలనీ అన్నారు. అందుకు దయాసాగర్ బిజేపి అంటే అంత భయం మీ తప్పిదాలు ప్రశ్నిస్తున్నామనా..? అన్నారు. దీంతో ఇరువురి మధ్య వాగ్వివాదం తీవ్ర తరం అయ్యింది. దీంతో వైస్ ఛైర్మన్ నజీర్ ఆహ్మద్ మీ కూటమి ఎమ్మెల్యే, షాడో ఎమ్మెల్యే కు భయపడేది లేదంటూ దయాసాగర్ పై విరుచుకు పడ్డాడు. ఇంతలో చ్కైర్మన్ సర్దిచెప్పుతూ ప్రజా సమస్యలపై చర్చించాలనీ సూచించారు. అయినా ఎవరూ వినకుండా అదేవిధంగా వాగ్వివాదం చేయడం తో సమావేశం ముగించారు. ఈ సమావేశంలో కమీషనర్ గంగిరెడ్డి, డీఈఈ నీరజ, రాజు నాయక్, ఏఈలు శరత్ చంద్ర, మదన్, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేష్, శానిటరీ ఇన్స్ స్పెక్టర్ శీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం నెరవేర్చిన పథకాలపై డోర్ టు డోర్

ఆళ్లగడ్డ, జూన్ 30, ప్రభాతవార్తః
కూటమి ప్రభుత్వం గెలిచి సంవత్సరం అయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు జూలై 2వ తేది నుండి డోర్ టు డోర్ వెళ్లి కూటమి ప్రభుత్వం నేరవేర్చిన పథకాలపై ప్రజలకు వివరించే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. సోవామం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో క్లస్టర్, బూత్, యూనిట్, కెఎస్ఎస్ సభ్యులందరితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిల్లో భాగంగా పింఛన్ పెంచడం జరిగిందని దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరిగిందని తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికి డబ్బులు వేయడం జరిగిందని ఆగష్టు నుండి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయడం జరుగుతుందని ఇవే కాకుండా మనం ప్రజలకు ఏమి చేయబోతున్నాం అనే విషయం ప్రతి ఇంటికి వెళ్లి వారికి వివరించాలన్నారు. కూటమి ప్రభుత్వం నేరవేర్చిన హామిలు ప్రజలకు పథకాలు అంచడంలో లక్ష్యాలు ప్రతిఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు భార్గవ్‌రాం, టిడిపి నాయకులు క్లస్టర్ బూత్, యూనిట్ సభ్యులు కార్యకర్తలు, తదితరు పాల్గొన్నారు.